నమస్తే తెలంగాణ
నల్లగొండ
5 | నల్లగొండ, సోమవారం 19 ఫిబ్రవరి 2024 | NALGONDA



ఆలయం ఎదుట వేసిన చలువ పందిళ్లు

## నేటి నుంచి పాతగుట్ట బ్రహ్మోత్సవాలు

- 21న ఎదుర్కోలు, 22న తిరుకల్యాణ మహోత్సవం
- 23న దివ్య విమాన రథోత్సవం
- అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి18 : యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి పుణ్యక్షేత్రానికి అనుబంధ ఆలయంగా కొనసాగుతున్న పాత గుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో సోమ వారం వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఆలయానికి రంగులు వేసి, విద్యుత్ దీపాలతో అలంకరించారు. చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు.

### 25 వరకు ఉత్సవాలు

బ్రహ్మోత్సవాలను సోమవారం ఉదయం10 గంటలకు స్వస్తి వాచనం, పుణ్యాహవచనం, రక్షాబంధనంతో ప్రారంభి స్తారు. సాయంత్రం 6 గంటలకు అంకురారో పణం, మృత్స్యంగ్రహణం చేపడుతారు. 20న ఉదయం 10 గంటలకు ధ్వజారో హణం, హోమం, వేద పారాయణం, సాయంత్రం 6 గంటలకు దేవతాహ్వానం, భేరీపూజ నిర్వహిస్తారు. 21న ఉదయం 10 గంటలకు హవనం, సింహవాహన అలంకార సేవ, సాయంత్రం 6 గంటలకు హోమం, అశ్వవాహన అలంకార సేవ, అనంతరం ఎదుర్కోలు మహోత్సవం చేపడుతారు. 22న ఉదయం 10 గంటలకు తిరుమంజనం, హనుమంత వాహన అలంకార సేవ, 6 గంటలకు హోమం, రాత్రి 8 గంటలకు గజ వాహన అలంకార సేవ, తిరు కల్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. 23న 10 గంట లకు గరుఢ వాహన అలంకార సేవ, 6 గంట లకు రథాంగ హోమం, 8 గంటలకు దివ్యవి మాన రథోత్సవం జరిపిస్తారు. 24న 10 గంటలకు మహా పూర్ణాహుతి, మధ్యాహ్నం 12 గంటలకు చక్రతీర్థం, సాయంత్రం 6 గంటలకు దేవతోద్వాసన, పుష్పయాగం, డోలోత్సవం నిర్వహిస్తా రు. 25న ఉదయం 10 గంటలకు అష్టోత్తర శత ఘటాభిషేకం, మధ్యాహ్నం 12.30 గంటలకు మహదాశీర్వ చనం, పండిత సన్మానం చే పట్టి ఉత్సవాలను పరిపూర్ణం చేయనున్నారు.

### కల్యాణ టికెట్ రూ.600

స్వామి వారి తిరు కల్యాణ మహోత్స వంలో పాల్గొనే భక్తులకు కల్యాణ టికెట్టు రూ. 600 నిర్ణయించినట్లు ఆలయ ఈఓ రామకృ ష్ణారావు తెలిపారు. శత ఘటాభిషేకంలో పా ల్గొనే భక్తులు రూ. 250 చెల్లించాల్సి ఉంటుం దని, ఒక టికెట్‌పై ఇద్దరికి ప్రవేశం ఉంటుం దని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల సంద ర్భంగా పాతగుట్టలో నిత్య కల్యాణం, మొక్కు కల్యాణం, హోమాలు రద్దు చేస్తున్నట్లు చెప్పారు. 23న రథోత్సవం సందర్భంగా రాత్రి ఆర్జిత సేవలు, అర్చనలు, శతనామార్చ నలు, బోగాలు, 24న చక్రతీర్థం సందర్భంగా అభిషేకం, అర్చనలు, 25న అష్టోత్తర శత ఘటాభిషేకం సందర్భంగా అభిషేకాలు, అర్చ నలు రద్దు చేస్తున్నామని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చలమల కృష్ణారెడ్డి చేరిక చెల్లదు

- యాదాద్రి డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 18 : హైద రాబాద్‌కు చెందిన కొందరు లీడర్లు కాంగ్రెస్ పార్టీలో చేరుతుంటే దొంగ చాటున క్యూ లైన్‌లో నిలబడి కండువా కప్పించుకున్న చల మల్ల కృష్ణారెడ్డి చేరిక చెల్లదని యాదాద్రి భువ నగిరి డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీజే పీలో కొనసాగుతున్న చలమల కృష్ణారెడ్డి జిల్లాకు చెందిన ఏ నాయకులకు సమాచారం ఇవ్వకుండా పార్టీలో చేరడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గడిచిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి కోసం ప్రయ త్నించిన చలమల కృష్ణారెడ్డి జిల్లా ముఖ్య నేత లతోపాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై దుర్భా షలాడాడని పేర్కొన్నారు. కృష్ణారెడ్డి తన చీకటి వ్యాపారాలను కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీలో చేరాడని, పార్టీలో ఆయన చేరికల చెల్ల దని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు.

# శేష వాహనంపై రామ లింగేశ్వరుడు

కనుల పండువగా చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలు

నేడు అగ్నిగుండాలు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 18 : చెర్వుగట్టు పార్వతీ జడల రామలిం గేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కనుల పండువగా కొనసాగుతు న్నాయి. ఆదివారం తెల్లవారుజా మున శేష వాహనంపై స్వామి వారి సేవా కార్యక్రమాలను ప్రధాన అర్చ కులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. సూర్య నమస్కారాలు, దీక్షా హోమాలు, రుద్రహోమం, బలిహ రణ, సందస్యం వేద స్వస్తి, సరస్వతీ పూజ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహా నివేదన, నీరా జన మంత్రపుష్పం నిర్వహించారు. ఆంజనేయ స్వామికి లక్ష తమలపా కులతో ప్రత్యేక పూజలు చేపట్టారు. దేవాలయ అసిస్టెంట్ కమిషనర్ మహేంద్ర కుమార్, ఇన్‌చార్జి ఈఓ నవీన్, డీఎస్పీ శివరాంరెడ్డి పర్యవేక్ష ణలో భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.

### తెల్లవారుజామున అగ్ని గుండాలు

బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం తెల్లవారుజామున స్వామి వారి అగ్ని గుండాలు, పర్వత వాహన సేవను ఘనంగా నిర్వహించను న్నారు. అగ్ని గుండంలో రైతులు పండించిన ఆముదాలు, కందులు, ఇతర ధాన్యాలు వేసి మొక్కు చెల్లించుకుంటారు. అర్ధరాత్రే గుట్టపైకి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోగా కణకణలాడే నిప్పులపై నడుచుకుంటూ వెళ్లనున్నారు.



చెర్వుగట్టులో శేష వాహనంపై ఊరేగుతున్న రామలింగేశ్వర స్వామి

## నాణ్యత లేని బియ్యానికి అప్రూవల్

### సీఎంఆర్ సేకరణలో అక్రమాలు

- విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో వెలుగులోకి
- ఇటీవల ముగ్గురు ఉద్యోగుల సస్పెన్షన్!
- గుట్టుగా ఉంచిన అధికారులు... ఆలస్యంగా బయటికి..

సూర్యాపేట, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ) : కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) నిర్వహణ అక్ర మాలకు అడ్డాగా మారింది. ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి ఉద్యోగి వరకు డబ్బులు తీసు కొని నాణ్యతలేని బియ్యాన్ని సివిల్ సప్లయ్ శాఖ తీసుకుంటుందనే ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా లోని పలు మిల్లుల నుంచి వచ్చిన దాదాపు 25 లారీల నాణ్యత లేని బియ్యానికి కింది నుంచి పై స్థాయి వరకు ఒక్కో లారీ నుంచి 2 లక్షల రూపా యలు తీసుకొని అప్రూవల్ ఇచ్చినట్లు సమాచారం. సీఎంఆర్‌లో జరుగుతున్న అక్రమాలపై నమస్తే తెలంగాణ దినపత్రికలో వార్తలు రావడంతో విజి లెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విచారణ చేపట్టారు. అక్రమాలకు పాల్పడిన సివిల్ సప్లయ్ శాఖలోని ముగ్గురు టెక్నికల్ అసిస్టెంట్లను సస్పెండ్ చేశారు. సస్పెండ్ వ్యవహారం అధికారులు గుట్టుగా ఉంచగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనికి తోడు జిల్లాలో మిల్లర్స్ అసోసియేషన్ రెండుగా చీలి ఒకరిపై మరొకరు ఫిర్యాదులు చేసుకోవడం అక్రమాలు బయటపడుతున్నాయి.

సీఎంఆర్ సేకరణలో జరుగుతున్న అక్రమాలపై ఇటీవల నమస్తే తెలంగాణ దినపత్రికలో కొన్ని వార్తలు ప్రచురితం కావడంతో హైదరాబాద్ నుంచి ఇంటెలిజెన్స్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు విచారణ చేపట్టారు. ఓ ఉన్న తాధికారికి కారును హైదరాబాద్‌లోని ఓ షోరూంలో కొనుగోలు చేసి ఇచ్చినట్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు ఇన్వాయిస్ సంపాదించినట్లు సూర్యా పేటలో గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై పూర్తి స్థాయి విచారణ జరుగుతున్నట్లు తెలిసింది. కాగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని ఎఫ్‌సీఐ, సివిల్ సప్లయ్ శాఖలకు కేటాయించడంలో జిల్లాలో ఇష్టా రాజ్యంగా వ్యవహరించినట్లు సమాచారం. ఓ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యుడొకరు జిల్లాలోని మిల్లుల నుంచి సివిల్ సప్లయ్ అధికారులకు డబ్బులు ఇవ్వాలని దాదాపు రూ.4.5 కోట్లు వసూలు చేసి ఎవరికీ ఇవ్వకుండా మిన్నకున్నాడు. ఇది తెలుసుకున్న సివిల్ సప్లయ్ అధికారులు తని ఖీలు చేసి సివిల్ సప్లయ్ గోదాముల్లో ఉన్న 25 లారీల బియ్యం నాణ్యత లేదని రిజెక్ట్ చేశారు. పూర్తి స్థాయి రిపోర్టును సివిల్ సప్లయ్ శాఖ కమిషనర్‌కు అందజేయడంతో ముగ్గురు టెక్నికల్ అసిస్టెంట్లను సస్పెండ్ చేసినట్లు తెలిసింది. క్వాలిటీ చెక్ చేయ కుండా నాణ్యత లేని బియ్యాన్ని సీఎంఆర్‌కు పాస్ చేయడం పట్ల ముగ్గురిని సస్పెండ్ చేసినట్లు సివిల్ సప్లయి సూర్యాపేట జిల్లా మేనేజర్ పెరుమాండ్ల రాములు ధ్రువీకరించారు. జిల్లాలో సివిల్ సప్ల య్‌కి ఇచ్చిన సీఎంఆర్‌ను పూర్తి స్థాయిలో విచారణ చేస్తే దాదాపు 70 శాతం నాణ్యత ఉండవని, అక్ర మాలకు పాల్పడ్డ మిల్లర్లు, దానికి లక్షలో మామూళ్లు తీసుకొని సహకరించిన అధికారులపై చర్యలు చేపట్టాలని పేరు బహిర్గతం చేయడానికి నిరాకరిస్తున్న ఓ మిల్లు యజమాని చెబుతున్నాడు.

## నేడు వెల్లంకికి గవర్నర్ తమిళి సై

- పద్మశ్రీ కూరెళ్ల విఠలాచార్య నివాసానికి రాక
- నూతన గ్రంథాలయ భవనం ప్రారంభోత్సవం





ప్రారంభానికి సిద్ధంగా ఉన్న గ్రంథాలయ నూతన భవనం

రామన్నపేట, ఫిబ్రవరి18 : రాష్ట్ర గవ ర్నర్ తమిళిసై సౌందర రాజన్ సోమ వారం రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామానికి రానున్నారు. కూరెళ్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు కోట్ల రూపాయ లతో నిర్మించిన కూరెళ్ల గ్రంథాలయాన్ని ప్రారంభించనున్నారు. పాండిచ్చేరి పర్య టనలో ఉన్న గవర్నర్ ఉదయం 11గంట లకు చెన్నై విమానశ్రయం నుంచి 11:30 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం గుండా బయలు దేరి 1 గంటకు వెల్లంకికి చేరు కుంటారు. గ్రంథాలయం ప్రారంభించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారు.

### హైకోర్టు జడ్జి ఏర్పాట్లు పరిశీలన

హైకోర్టు జడ్జి కూనూరు లక్ష్మణ్ గవ ర్నర్ రాక ఏర్పాట్లను ఆదివారం పరిశీలిం చారు. అధికారులకు పలు సూచనలు చేశారు. కూరెళ్ల గ్రంథాలయాన్ని, సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. పోలీసులు గవర్నర్ రాక సందర్భంగా పటిష్ట బందో బస్తును ఏర్పాటు చేశారు. శివాలయం, గుండ్రాంపల్లి రోడ్డులో వాహనాల పార్కింగ్‌ను ఏర్పాటు చేశారు. ఆయన వెంట అడిషనల్ ఎస్పీ సీహెచ్ లక్ష్మీనారా యణ, తాసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీ డీఓ యాకూబ్‌నాయక్, సీఐ వెంకటేశ్వర్లు ఎంపీఓ అంజిరెడ్డి ఉన్నారు.

### ప్రారంభోత్సవ ఏర్పాట్లు పూర్తి

పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన ఆచార్య కూరెళ్ల విఠలాచార్య గ్రంథాలయం పై అంతస్తులో నూతన భవనం (సాయి సభ మందిరం) ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ దీనిని ప్రారంభిం చనున్నారు. అలాగే విఠలాచార్య రచించిన కూరెళ్ల శతకం ద్వితీయ ముద్రణను ఆవిష్కరించనున్నారు. హైకోర్టు జడ్జి కూనూరు లక్ష్మణ్ అధ్యక్షతన జరిగే సభకు కలెక్టర్ హనుమంతు జెండగే, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ప్రముఖ సినీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత కనుకుంట్ల సుభాశ్‌చంద్రబోస్, జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పోరెడ్డి రంగయ్య హాజరు కానున్నారు. మధ్యాహ్నం సాహిత్య సదస్సును నిర్వహించనున్నారు.

## మామిడిలో విచ్చుకోని పూత

- తేలిక పాటి తడులతో పరిస్థితులు తగ్గుముఖం
- ఇప్పటి నుంచి ఏప్రిల్ వరకు అప్రమత్తంగా ఉండాలి
- ఉద్యాన శాఖ అధికారి పిన్నపురెడ్డి అనంతరెడ్డి



నల్లగొండ, ఫిబ్రవరి 18 : ప్రస్తుతం మామిడి తోటలు సగభాగం పచ్చ పూత, ఇంకొంత భాగం తెల్ల పూత, కొంత భాగం మొట్టెల తోటి (పూ మొగ్గ దశలో) పూత విచ్చుకోకుండా ఉన్నందున రైతులు కనీస జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యాన శాఖ అధి కారి పిన్నపురెడ్డి అనంత రెడ్డి తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో తోటలకు తేలికపాటి నీటి తడులు ఇచ్చినట్లయితే అదుపులోకి వస్తాయని చెప్పారు.

### రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- పిందె పూత రాలిపోవడానికి నీరు, పోషక లోపమే కారణము. డ్రిప్పు పైపుల అమర్చే పద్ధతి కూడా ఉత్ప త్తిపై ప్రభావం చూపిస్తుంది. మధ్యాహ్నం ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల పూత పిందెపై ప్రభావం చూపిస్తుంది. నీటి తడులు ఇచ్చేటప్పుడు మొదటి రెండు తడులు తేలికగా ఇచ్చిన తర్వాత మాత్రమే మూడో తడి పూర్తిగా ఇవ్వాల్సి వస్తుంది. లేని పక్షంలో పూత గానీ, పిందె గానీ రాలిపోయే ప్రమాదం అధికంగా ఉంటుంది.
- చెట్టుకు తెల్ల, పచ్చ పూత కంటే మొట్టెలే (పూ మొగ్గలు)అధికంగా ఉంటే మల్టీ–కే (13–0–45) 5 కేజీ+సూక్ష్మ పోషక మిశ్రమం 2.5 కేజీ+ ప్లానోఫిక్స్ 100మి.లీ/ 500 లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకో వాలి.
- పచ్చిపూత దశలో తేనె మంచు నివా రణకు థయోమిథాక్సమ్ 200 గ్రా లేదా ఫిప్రోనిల్ 80% డబ్ల్యూజీ 150 గ్రా లేదా ఇమిడాక్లోప్రిడ్ 100 మిల్లీ లీటర్లు మరియు బూడిద తెగులు నివారణకు హెక్సాకొనజోల్ 1లీ+వేపనూనె 2 లీ. 500 లీటర్ల నీటిలో (ఒక డ్రమ్) కలిపి పిచికారీ చేసుకోవాలి.
- పూత విచ్చుకున్నాక 10–15 రోజుల వరకు పురుగు మందులు పిచికారీ చేయరాదు.
- తెల్లపూత చాలా సున్నితమైన దశ కాబట్టి తేనె మంచు పురుగు, బూడిద తెగులు, పిండినల్లిని వీలై నంత వరకు పచ్చిపూత దశలోనే నివారించుకోవాలి
- ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ నెలలో తప్ప నిసరిగా యూరియా, పొటాష్, బోరాన్ వాడుకోవాలి. ఎరువులు ఎప్పుడైనా ఒకేసారి వేసేకంటే దఫా లుగా వేసుకోవడం వల్ల ఉత్పత్తి చాలా బాగుంటుంది. పూత నుంచి పిందెలు ఏర్పడి బఠానీ గింజ సైజులో ఉన్నప్పుడు పది సంవత్స రాలు పైబడిన ప్రతి చెట్టుకు, డీఏపీ 700 గ్రా, యూరియా –400 గ్రా, ఎంవోపీ–600 గ్రా. చొప్పున వేసు కొని నీరు పెట్టాలి.
- పిందె రాలకుండా, పిందెలు బఠానీ గింజల సైజులో ఉండి పసుపు రంగు లోకి మారి రాలిపోతుంటే మల్టీకే (13–0–45) 2.5 కేజీ+సూక్ష్మ పోషక మిశ్రమం (ఫార్ములా–4) 2.5 కేజీ+ప్లానోఫిక్స్ 100ఎంఎల్‌ను 500 లీటర్ల నీటికి కలిపి ఆకులన్నీ తడిచేలా పిచికారీ చేసుకోవాలి.
- పండు ఈగ నివారణకు లింగాకర్షణ బుట్టలను(మిథైల్ యూజినాల్) ఎక రానికి10–25 ఏర్పాటు చేసి ప్రతి 20 రోజులకు ల్యూర్‌ను మారుస్తూ పంట పూర్తయ్యే వరకు కొనసాగించాలి.

## ఇమాంపేట గురుకుల పాఠశాలలో కలకలం

- వారం రోజుల్లో ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్య
- ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు
- ఇప్పటికే ప్రిన్సిపాల్ సస్పెన్షన్
- వరుస ఘటనలపై అధికారుల ఆరా
- పాఠశాలలో ఏం జరుగుతున్నది : ఎమ్మెల్సీ కవిత



ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని అస్మిత (ఫైల్)

సూర్యాపేట రూరల్/మోతె, ఫిబ్రవరి 18 : సూర్యాపేట మండలం ఇమాంపేట లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన మరో విద్యార్థిని శని వారం ఆత్మహత్య చేసుకోవడం ఆందోళన కలిగిస్తున్నది. ఇటీవల అదే పాఠశాలకు చెందిన ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం బైపీసీ చదువుతున్న విద్యార్థిని డి. వైష్ణవి కళాశాలలో ఫేర్‌వెల్ పార్టీ జరిగిన సాయంత్రం ఉరివేసుకొని ఆత్మహత్య చేసు కుంది. దీనిపై విద్యార్థిని బంధువులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు రాస్తా రోకో, ధర్నాలు చేయడంతో అధికారులు గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ గత శుక్ర వారం సస్పెండ్ చేశారు. ఆ సంఘటన మరువక ముందే తాజాగా అదే గురుకుల పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని ఇరుగు అస్మిత(15)శనివారం ఆత్మహత్య చేసుకుంది. సూర్యాపేట జిల్లా మోతె మండలం బుర్కచర్ల గ్రామానికి చెందిన ఇరుగు ఆనంద్, జ్యోతి దంపతులకు ఒక్క కుమార్తె అస్మిత. ఈ నెల 10న ఇంటర్మీడి యట్ విద్యార్థిని వైష్ణవి మృతి చెందడంతో విద్యార్థులు భయపడకుండా ఉండటానికి పాఠశాల, కళాశాలకు 4రోజులు (హోంసిక్) సెలవులు ప్రకటించారు. అస్మిత తండ్రి చని పోవడంతో అస్మిత తల్లి కూలి పనులు చేసుకుంటూ హైదరాబాద్‌లో ఉంటు న్నది. పాఠశాలకు సెలవులు ప్రకటించడంతో అస్మిత హైదరాబాద్‌కు వెళ్లింది. శనివారంతో సెలవులు అయిపోతున్నందున పాఠ శాలకు వెళ్దామని చెప్పిన అస్మిత తల్లి తన పనులకు వెళ్లి తిరిగి వచ్చే సరికి ఇంట్లోని ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసు కుంది. పాఠశాలకు వెళ్లాల్సిన రోజే అస్మిత ఉరివేసుకోవడం మిస్ట రీగా మారింది. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న వైష్ణవి రూమ్‌లోనే అస్మిత కూడా ఉంటుం దని సమాచారం. వైష్ణవి మృతి చెందడంతో అస్మిత డిప్రెషన్‌కు గురై నట్లు సమాచారం. పాఠ శాలకు వెళ్లాల్సి వస్తుందని అస్మిత అప్పటిక ప్పుడు చనిపోవాలని నిర్ణయించుకుందా, అంతకుముందే డిసైడ్ అయ్యిందా అన్న కోణంలో పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వారం వ్యవధిలోనే ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్యకు పాల్పడటం విద్యార్థినులు, తల్లిదండ్రుల్లో ఆందోళన మొదలైంది. అస్మిత మృతదేహాన్ని హైదరా బాద్ నుంచి ఆదివారం సొంత గ్రామం బుర్కచర్లకు తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. అంతకుముందు సూర్యా పేట జిల్లా కేంద్ర దవాఖానలో పోస్టు మార్టం చేశారు. తల్లి జ్యోతి ఫిర్యాదు మేరకు మోతె ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి కేసు నమోదు చేశారు. మునగాల సీఐ రామకృ ష్ణారెడ్డితోపాటు అధికారులు కేసు విచారణ చేపడుతున్నారు.

### ప్రభుత్వం విచారణ చేపట్టాలి : ఎమ్మెల్సీ కవిత

ఇమాంపేట ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన మరో విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని, ఒకే పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యా ర్థినులు కొద్దికాలం వ్యవధిలోనే ఆత్మహత్య చేసుకో వడం దురదృష్టకరమని ఎమ్మెల్సీ కవిత ట్విట్టర్ వేదిక ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో అసలు ఏం జరుగుతున్నది.. విద్యార్థులు ఎందుకు ఇలా వరుస ఆత్మహత్యలు చేసు కుంటున్నారో ప్రభుత్వం విచారణ చేపట్టాలని కోరారు. పూర్తి స్థాయిలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లేకపోవడంతో ఇలాంటి అనేక సమస్యలను ప్రభుత్వం పట్టించుకోలేకపోతున్నదని పేర్కొన్నారు. పూర్తిస్థాయి సంక్షేమ శాఖ మంత్రి నియమించడంతో పాటు విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు.

### పాఠశాలను సందర్శించిన సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ

ఇమాంపేట బాలికల గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటనలను తెలుసుకునేందుకు ఆది వారం సాయంత్రం సోషల్ వెల్ఫేర్ గురుకుల సెక్రటరీ సీతాలక్ష్మి సందర్శించారు. ఈ సంద ర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, భోజన శాల, బాలికల విశ్రాంతి గదులను అధికారులతో కలిసి పరిశీలించారు. పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడి వివరాలను తెలుసుకు న్నారు. విద్యార్థుల్లో మానసిక ధైర్యం నింపాలని, చదువుతోపాటు పిల్లలతో మమేకమై ఆటపాట లతో ఆనందింపజేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల్లో మానసిక ధైర్యం పెంపొందించేందుకు సైక్రియాట్రిస్టులతో కమిటీ ఏర్పాటు చేశామని, డాక్టర్ అనిల్, సరస్వతి, జ్యోతిపద్మ, ఉమామహేశ్వరి విద్యార్థులకు కౌన్సె లింగ్ ఇస్తారని తెలిపారు. ఆమె వెంట జాయింట్ సెక్రటరీ అనంతలక్ష్మి, నల్లగొండ రీజి నల్ కోఆర్డినేటర్ ప్రశాంతి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అరుణకుమారి, అధ్యాపకులు హైమావతి, రమా కుమారి, శ్రీలత ఉన్నారు.



పాఠశాలలో విచారణ చేస్తున్న గురుకుల సెక్రటరీ సీతాలక్ష్మి

## పీఎం విశ్వకర్మ యోజనపై నేడు అవగాహన సదస్సు

నల్లగొండ, ఫిబ్రవరి 18 : కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పీఎం విశ్వకర్మ యోజన పథకంపై సోమవారం ఉదయం 10 గంటలకు నల్లగొండ కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు కలెక్టర్ దాసరి హరిచందన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

18 రకాల చేతి వృత్తుల వారు ఈ సద స్సుకు హాజరు కావాలని, పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం పూర్తి వివరాలకు pmvishwakarma.gov.in వెబ్ సైట్‌లో చూడాలని పేర్కొన్నారు.